రాగం : అభేరి (కర్ణాటక), భీంపలాస్ (హిందుస్థానీ) రచన :
22వ మేళకర్త అయిన ఖరహరప్రియ రాగ జన్యం సంగీతం : ఎస్.రాజేశ్వరరావు
తాళం : త్రిస్ర ఏక (కర్ణాటక), దాద్రా (హిందుస్థానీ) గానం : ఎస్.రాజేశ్వరరావు

# 9. పాట పాడుమా కృష్ణా!

ప॥ పాట పాడుమా.... ఆ...

పాట పాడుమా కృష్ణా పలుకు తేనెలొలుకు నటుల

మాటలాడుమా ముకుంద మనసు తీరగా ॥పాట॥

చ॥1 శ్రుతిలయాదులన్ని చేర్చి యతులు నిన్ను మదిని తలచె

శ్రుతిలయాదులన్ని చేర్చి యతులు నిన్ను మదిని తలచె

సదమల హృదయా నిను సన్నుతింతు వరనామము ॥పాట॥

చ॥2 సామవేదసారము సంగీతము సాహిత్యమెగా... ఆ...

సామవేదసారము సంగీతము సాహిత్యమెగా

దానికంతమగు గానము పాటకూర్చి పాడుమా ॥పాట॥